TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | మంగళవారం మే 12, 2026 | సంపుటి : 01 సంచిక : 103 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM



# కులానికో రెసిడెన్షియల్ పాఠశాల

- వీటితో సమాజాంలో పెరుగుతున్న కులవివక్ష
- కులవివక్ష రూపు మాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- విద్యారంగ అభివృద్ధి కోసమే విద్యాశాఖను పర్యవేక్షస్తున్నా
- 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో విద్యా వారోత్సవాలు
- ఎల్బీ స్టేడియంలో ప్రారంభించిన సిఎం రేవంత్






**హైదరాబాద్,మే 11 :**
ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల కుల వివక్ష పెరుగుతుందని మేం గ్రహించాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రభుత్వం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఎల్బీ స్టేడియం లో ఏర్పాటు చేసిన వేదికపై ఈ వారోత్సవాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఈ శాఖను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. విద్యావ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైంది. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. అప్పటి నుంచి కొన్ని దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించాం. పేద బడుగు బలహీన వర్గాలకు సైతం నాణ్యమైన విద్యను అందించడం మా ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుంది. మేం అధికారంలోకి రాగానే 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందించాం.

2లో



## గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,మే 11 :**
రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను లోక్ భవన్ లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కలిసారు. జూన్ 12 న పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులతో నిర్వహించే సభకు గవర్నర్ ను ఆహ్వానించారు. విద్యార్థులు పొగాకు, మద్యం ,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బాధ్యతగల పౌరులుగా ప్రవర్తించాలని సభలో సామూహిక ప్రతిజ్ఞ చేయించనున్న ప్రభుత్వం. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గతంలో సూచించిన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా. గవర్నర్ సూచన ను గౌరవిస్తు విద్యార్థులతో భారీ సభ ఏర్పాటు చేసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి గవర్రన్‌ను సిఎం ఆహ్వానించేందుకు కలిసారు.

### కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం

## కనీస వేతన సవరణపై సబ్‌కమిటీ భేటీలో భట్టి



**హైదరాబాద్,మే 11 :**
కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు, అధికారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. శాస్త్రీయంగా కనీస వేతనాల సవరణ చేపడతామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇతర రాష్ట్రాల కనీస వేతన విధానాలపై సమీక్షిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఉండాలని కమిటీ సభ్యులు తెలిపారు. కేవలం అంకెల్లో కాదని.. వాస్తవ అవసరాలకు తగ్గట్టే వేతనాలు ఉండాలని చెప్పుకొచ్చారు. దేశంలో ఉత్తమ వేతన నమూనాలను తెలంగాణలో అమలు చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు లాభం చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. అన్నివర్గాల అభిప్రాయాలతో త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

2లో..

### మౌలిక వసతులపై పస్రత్యేక దృష్టి

## హ్యామ్ రోడ్లపై నేడోరేపో సిఎంత్ చర్చలు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,మే 11 :**
నాణ్యమైన మౌలిక వసతుల అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. మొత్తం 6,092 కిలోమీటర్ల పొడవుతో 34 ప్యాకేజీలుగా హ్యామ్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. హ్యామ్ తుది అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం లేదా బుధవారం కలిసి చర్చిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హ్యామ్ ప్రాజెక్ట్ పురోగతిపై సోమవారం సచివాలయంలో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. హ్యామ్ ప్రాజెక్ట్ టెండర్ పక్రియపై అధికారులను ఆరా తీశారు. దేశవ్యాప్తంగా ఎన్‌హెచ్‌ఏఐ, ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న హ్యామ్ మోడల్ వివరాలు మంత్రికి వివరించారు

2లో..

### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి



**హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. కమిషన్ ఛైర్‌పర్సన్, ఆరుగురు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో సభ్యులుగా శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత ఉన్నారు. వీరితో పాటు శశికళ యాదవరెడ్డి, సదాలక్ష్మి, రాధాబాయి, ఉజ్మా షకీరా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిషన్ ఐదేళ్ల పాటు కొనసాగనుంది.

### బండి సంజయ్ కుమారుడి కేసు..

## నీరుగారే ప్రయత్నం జరుగుతోందా?



**హైదరాబాద్:**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు నీరుగారే ప్రయత్నం జరుగుతోందా? విచారణ కోసం సిట్ ఏర్పాటు చేయడం కేసును నీరుగార్చడమేనా?

2లో



## మే నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్


- » రామగుండం ఎరువుల కర్మాగారం నుండి 90 శాతం సరఫరా చేయాలి
- » రైతులకు నానో యూరియాపై కంపెనీలు కూడా అవగాహన కల్పించాలి
- » ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు ఎరువుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు
- » సేంద్రియ వ్యవసాయానికి కేంద్రం ప్రోత్సహకాలు అందించాలి.
- » రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్ మార్గదర్శకంగా కేంద్రం సరికొత్త యాప్
- » ఎరువుల కంపెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష

**హైదరాబాద్,మే 11 :**
జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో వరి నాట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, మే నెలాఖరు నాటికి కనీసం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన యూరియాను అత్యవసరంగా రాష్ట్రానికి తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా, నిల్వలు మరియు నానో యూరియా వినియోగంపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత / జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సచివాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో 1.46 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో పాటు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ మరియు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ 2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, కేంద్రం 10 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందన్నారు. ఆ కేటాయింపుల ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నులు, జూలై మరియు ఆగస్టు నెలల్లో నెలకు 1.50 లక్షల మెట్రిక్ టన్నులు, సెప్టెంబర్‌లో 1 లక్ష మెట్రిక్ టన్నుల సరఫరా ఉంటుందని కేంద్రం తెలిపిందన్నారు. ఏప్రిల్ నెలలో కేటాయించిన 2 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.53 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి చేరాయని, మే నెలలో ఇప్పటివరకు 48,985 మెట్రిక్ టన్నులు అందాయని అధికారులు వివరించారు.

2లో

## సనత్‌నగర్ టిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యసేవలు

**» అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర ఆదేశం**



**హైదరాబాద్,మే 11 :**
పేషెంట్లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించేలా సనత్‌నగర్ టిమ్స్‌ను తీర్చిదిద్దాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సనత్‌నగర్ టిమ్స్‌లో జరుగుతున్న వైద్య సేవల ట్రయల్ రన్‌పై మంత్రి సోమవారం రివ్యూ చేశారు. సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, జాయింట్ సెక్రటరీ అయేషా, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ గౌరవ్ ఉప్పల్, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రయల్ రన్‌లో భాగంగా అందిస్తున్న వైద్య సేవల వివరాలను, ఎదురవుతున్న ఇబ్బందులు, లోపాలను అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా.. ఓపీ రిజిస్ట్రేషన్, కన్సల్టేషన్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, డయాగ్నస్టిక్స్, రేడియాలజీ డిపార్ట్‌మెంట్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు,

2లో..

## రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

- » అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మాటలెందుకు
- » ప్రధాని పర్యటనపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే 11 :**
ప్రధానమంత్రి మోదీ తెలంగాణకు వచ్చి అభివృద్ధికి నిధులేమీ ఇవ్వకుండా పెట్రోల్, బంగారం, వంట నూనె వాడవద్దని చెప్పి వెళ్లారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. తెలంగాణకు ప్రధాని వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ అభివృద్ధికి నిధులేమీ ప్రకటించకుండా పెట్రోల్, డీజిల్ వాడవద్దు.. బంగారం కొనవద్దు.. వంట నూనె వాడవద్దు అని చెప్పడం ప్రధాని హోదాకు తగదని అన్నారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. వేలాది కార్లతో రోడ్ షో చేసిన మోదీ ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయాందోళనలు

2లో..

## రూ.2 కోట్ల విలువైన 400 కిలోల గంజాయి సీజ్..

### అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



**గచ్చిబౌలి:**
రాష్ట్రాల సరిహద్దులు దాటి గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న భారీ గంజాయి అక్రమ రవాణాను సైబరాబాద్ పోలీసులు గుట్టురట్టు చేశారు. పక్కా సమాచారంతో కూకట్‌పల్లి ఎస్‌వోటీ బృందం, పటాన్‌చెరు పోలీసులతో కలిసి దాడులు చేశారు.

# టి వి కే తమిళగా-వెట్రి-(కజగం)పార్టీ అధినేత తమిళ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన - దళిత యువ ముఖ్యమంత్రి విజయకు

**విజయ్ కు పట్టం కట్టిన తమిళ రాష్ట్ర ప్రజానీకానికి! అభినందనలు తెలిపిన ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత! జై భీమ్ సేవాదళం(భారత్) వ్యవస్థాపక అధ్యక్షులు మెహర్ బాబా!**






మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.12

తమిళనాడు రాష్ట్రంలో ఫిబ్రవరి 2వ నెల.2024 వ సంవత్సరంలో టీవీకె ( తమిళగా వెట్రి కజగం) అని పార్టీని స్థాపించి అతికొద్ది కాలంలో ఆ పార్టీని విస్తరింప చేసి ఆ పార్టీతో తమిళ మనోభావాలు లౌకిక వాదములు పాతుకుపోయిన విజయ్ సమానత్వం సామాజిక న్యాయంపై దృష్టి పెట్టి రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చాలని లక్ష్యముతో 2026 లో ఒక ప్రధాన సత్తిగా ఆవిర్భావించింది ఆ నేపథ్యంలోనే మొన్న జరిగిన ఎన్నికలలో విజయవంతంగా పార్టీ గెలుచుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసే నేపథ్యంలో కూడా ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికిని విజయంతముగా తమిళ రాష్ట్ర దళిత యువ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్ జోసెఫ్ కు అదేవిధంగా ఆ పార్టీకి అన్ని విధాలుగా సహకరించిన తమిళ రాష్ట్ర దళిత ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన మెహర్ బాబా.


ఆయన సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు కలసి ఉన్నప్పుడు నందమూరి తారక రామారావు తెలుగు రాష్ట్రాల్లో తిరుగులేని ముఖ్యమంత్రిగా విజయం సాధించారని ఆ నేపథ్యంలో చిరంజీవి పవన కళ్యాణులు విజయాన్ని సాధించలేకపోయారని.
అదే సినిమా కావకు చెందిన ఒక దళిత హీరో రాజకీయ చరిత్ర సృష్టించారని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో కూడా ఈ పార్టీని విస్తరింప చేయాలని.

ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాల్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆంధ్రప్రదేశ్ లో కూడా అంబేద్కర్, కాన్సీరామ్,ఆశయాల మేరకు దళిత ముఖ్యమంత్రి రాష్ట్రాలకు కావలసిన అవసరం ఎంతైనా ఉందని కానీ ఇవాళ తెలుగు రాష్ట్రాల్లో అగ్రవర్ణాల పార్టీలకే బానిస రాజకీయాలు దళితులు చేస్తున్నారని దళితులకు మంచి రాజకీయ భవిష్యత్తు కావాలంటే ఆంధ్రప్రదేశ్ లో కూడా దళిత యువ నేత విజయ్ జోసెఫ్ పార్టీని విస్తరింప చేసి నాలాంటి సేవతోత్వం ఉన్న దళిత స్థానిక యువతకు అవకాశం కల్పిస్తే రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా టి వి కే(తమిళగా - వెట్రి - కజగం)పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని.

త్వరలోనే తమిళ రాష్ట్ర దళిత యువ ముఖ్యమంత్రిని కలిసి భవిష్యత్తు లో ఆంధ్రప్రదేశ్ మరియు తిరువూరు నియోజకవర్గ రాజకీయ పరిణామాలను వివరిస్తానని ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత,
జై భీమ్ సేవా దళం (భారత్) వ్యవస్థాపక అధ్యక్షుడు మెహర్ బాబా వాసం తెలిపారు.
ఫసల్వాదిలో ఘనంగా బీరప్ప స్వామి-కామారతి కళ్యాణ మహోత్సవం.

# వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, మే 11,మన మహతి న్యూస్ :



సంగారెడ్డి మండలంలోని ఫసల్వాది గ్రామ శివారులో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి-కామారతి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆలయ పరిసరాల్లో భక్తుల అభివాదాలు స్వీకరించారు.
అనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే సంప్రదాయ ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో ఐక్యత, సామరస్య భావాలను పెంపొందిస్తాయని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, గ్రామ సర్పంచ్ హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, శ్రవణ్ రెడ్డి, వాజిత్, కౌన్సిలర్ సోము తదితరులు పాల్గొన్నారు.

# కులానికో రెసిడెన్షియల్ పాఠశాల

మొదటి పేజీ తరువాయి
వివాదాలకు తావులేకుండా 36వేల మంది టీచర్లను బదిలీ చేశాం అని వివరించారు. రాష్ట్రంలోని 27వేల పాఠశాలల్లో 19లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్రంలో విద్యార్థి, టీచర్ నిష్పత్తి 17:1గా ఉంది. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలి. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలి. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15 శాతానికి పెంచుతాం. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించాం. అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి.. ఉత్తమ విద్యా విధానాలను తెలంగాణలో అమలు చేస్తాం అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం పెట్టనున్నాం. మధ్యాహ్న భోజనంతోపాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించాం. ఈ పథకాన్ని కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాం. విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నాం. టెన్ ప్లస్ టూ విధానం లేకపోవడం వల్లే పది తర్వాత డ్రాప్ అవుట్లు పెరుగుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా రూ. 1,011 కోట్లతో క్యూర్ ప్రాంతంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. విద్యాశాఖ స్టాల్స్ ను సందర్శించిన సీఎం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. 'తెలంగాణ సమాజం బలోపేతం కావాలంటే విద్య, వైద్యం అందరికీ సమానంగా అందాలి. అందుకే విద్యాశాఖను వేరే ఎవరికీ ఇవ్వకుండా నేనే నా దగ్గర పెట్టుకున్నాను. సమీక్షల సమయంలో నన్ను సీఎంగా కాకుండా విద్యాశాఖ మంత్రిగా చూడండి. తండాలు, గూడాలు, మారుమూల గ్రామాల్లోని పేద బిడ్డలకు అత్యుత్తమ సాంకేతిక విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని ఆయన స్పష్టం చేశారు. అవుటర్ రింగ్ లోపల ఉన్న విద్యా సంస్థల అభివృద్ధి కోసం రూ. 1,700 కోట్లతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ విద్యపై తమకున్న చిత్తశుద్ధిని చాటుతూ, కేవలం 60 రోజుల్లోనే 11,000 ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. దాదాపు 22 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు, ఎంతో క్లిష్టమైన 36 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఈ విజయాలను నీతి ఆయోగ్ సైతం అభినందించిందని ఆయన గర్వంగా ప్రకటించారు. రాష్ట్రంలో 12 వేల ప్రైవేట్ స్కూళ్లలో 38 లక్షల మంది ఉంటే, 27 వేల ప్రభుత్వ స్కూళ్లలో 19 లక్షల మంది చదువుకుంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఉన్న గొప్పతనం ఏమిటి? ప్రభుత్వ స్కూళ్లలో లోపం ఏమిటి? అని ప్రశ్నించుకోవాలి. అందుకే మేము ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను ప్రవేశపెడుతున్నాం' అని ముఖ్యమంత్రి ప్రకటించారు. బ్జడెట్‌లో విద్యకు కేటాయించిన 8 శాతం నిధులను క్రమంగా 15 శాతానికి పెంచుతామన్నారు. 100 నియోజకవర్గాల్లో రూ. 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని, ఇక్కడ చదువుకున్న పేద బిడ్డలు గర్వంగా తమ పాఠశాల పేరు చెప్పుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంచినట్లు సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాలు, రాగిజావతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తామని, కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని చెప్పారు. అలాగే రూ. 1,000 కోట్లతో ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని, ఈ వస్తువుల నాణ్యతను తానే స్వయంగా పరిశీలించానని పేర్కొన్నారు. 'విద్యార్థులకు నాణ్యత లేని వస్తువులను సరఫరా చేసే కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాదు.. వారిని బొక్కలో తోయించే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచుతూ, వారికి ఒకటో తారీఖునే జీతాలు అందజేస్తున్నామని సీఎం చెప్పారు. 'టీచర్లకు ఇది కేవలం ఉద్యోగం కాదు.. అదొక బాధ్యత. 19 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. పేద తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలంటే టీచర్లు ఒక గంట అదనంగా పనిచేయాలి' అని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు అనాథ శరణాలయాలు కావని, అవి అభివృద్ధి వేదికలని చాటిచెప్పేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# సనత్‌నగర్ టిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యసేవలు

మొదటి పేజీ తరువాయి
వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. ట్రయల్ రన్‌లో భాగంగా 22 డిపార్ట్‌మెంట్లలో ఓపీ సేవలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్ , ఎంఆర్ఐ , డిజిటల్ ఎక్స్-రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ పూర్తి అయిందని తెలిపారు. ట్రయల్ రన్‌లో భాగంగా టెస్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప÷-లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప÷-లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. క్యాథల్యాబ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయని, ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. పేషెంట్లు, వారి అటెండెంట్లకు భోజన సదుపాయం కల్పించాలని, అటెండెంట్ల కోసం ధర్మశాలను సైతం సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.

### మౌళిక వసతులపై పస్రత్యేక దృష్టి

# హ్యామ్ రోడ్లపై నేడోరేపో సిఎంతో చర్చలు

మొదటి పేజీ తరువాయి
అధికారులు. బిటుమెన్ ధర మెట్రిక్ టన్నుకు రూ.44 వేల నుంచి రూ.89 వేలకు పెరిగిందని తెలిపారు. బిటుమెన్ ధరల్లో దాదాపు వందశాతం పెరుగుదల నమోదైందని అధికారులు వివరించారు. జీఎస్టీ అదనపు భారం, ఇతర మెయింటెనెన్స్, పశ్చిమాసియ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ధరలు పెరగడానికి కూడా ఓ కారణమని అధికారులు పేర్కొన్నారు. గుజరాత్‌లో 66శాతం, మహారాష్ట్రలో 47శాతం ధరలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ధరలు తక్కువగా ఉన్నాయని వెల్లడించారు. ÷ఔ.4 నుంచి రూ.5 లక్షల కోట్లతో దేశంలో 374కు పైగా హ్యామ్ ప్రాజెక్టులు కొనసాగు తున్నాయని మంత్రి తెలిపారు.

# రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

మొదటి పేజీ తరువాయి
కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ దర్యాప్తు చేయాలని భాజపా నేతలు గతంలో డిమాండ్ చేశారని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన 12 ఏళ్లలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఆర్ఆర్ఆర్ నిధులు, మెట్రో నిధులు, రేడియల్ రోడ్లు, గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు సహా రాష్ట్రానికి కావాల్సిన అభివృద్ధి అంశాలపై తెలంగాణలోని 8 మంది భాజపా ఎంపీలు.. ఒక్క వినతిపత్రమైనా ఇచ్చారా? అని మంత్రి నిలదీశారు. బీసీ హక్కులు, దేవాలయాల అభివృద్ధి, క్యూర్ ఏరియా అభివృద్ధి వంటి కీలక అంశాలపై తెలంగాణ భాజపా నేతలు మాట్లాడటం లేదని మంత్రి విమర్శించారు. రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణలో కులగణన నిర్వహించామని, జనగణనలో బీసీ కులాల వివరాలు చేర్చాలని కేంద్రాన్ని కోరినా మోదీ సర్కార్ స్పందించడం లేదని మంత్రి పొన్నం ఆరోపించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేర్చలేదని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో కేంద్ర మంత్రి హోదా ఉపయోగించి విచారణ అడ్డుకోవద్దన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలని, దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# కాకినాడలో కానిస్టేబుల్ దారుణ హత్య

కానిస్టేబుల్ దారుణ హత్యకు గురైన ఘటన కాకినాడలో చోటు చేసుకుంది. గాంధీనగర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఏపీఎస్పీ కానిస్టేబుల్ నాగేశ్వరరావు ప్రాణాలు విడిచారు. ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. కానిస్టేబుల్‌పై మద్యంమత్తులోని యువకులు దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న క్లూస్ టీమ్ చేరుకుని విచారణ చేపట్టింది.

# బండి సంజయ్ కుమారుడి కేసు.. నీరుగారే ప్రయత్నం జరుగుతోందా?

మొదటి పేజీ తరువాయి
అంటే అవునని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.బండి భగీరథ్ కేసుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఆయన వ్యాఖ్యానిస్తూ..'సిట్ అంటేనే కేసును నీరుగార్చడం' అని అన్నారు. బండి భగీరథ్ వ్యవహారంలో కేసు పెట్టి నాలుగు రోజులు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 10 సిట్‌లు ఏర్పాటు చేశారని, కానీ ఏ సిట్ కూడా ఇప్పటివరకు నివేదిక ఇవ్వలేదని హరీష్ రావు ఆరోపించారు. సిట్ వేసి లీకులు ఇవ్వడం రేవంత్‌కు అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు.

# మే నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రంలోనే ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే యూరియాలో కనీసం 90 శాతం తెలంగాణ అవసరాలకే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్ర వనరులను వినియోగించి ఇక్కడే ఉత్పత్తి జరుగుతున్న యూరియా, రాష్ట్ర రైతులకు అవసరమైన సమయంలో అందకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ అంశంపై రామగుండం ఎరువుల కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. గత నెలలో కేటాయింపుల మేరకు సరఫరా చేయని కంపెనీలు, మిగిలిన పరిమాణంతో పాటు ఈ నెల కోటాను కూడా సమయానికి సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. రేక్ పాయింట్లకు చేరిన యూరియాను జిల్లాలకు తరలించే పక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని, హ్యాండ్లింగ్ మరియు రవాణాలో నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను హోల్ సేల్ మరియు రిటైల్ లో ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర యూరియా యాప్ ను మార్గదర్శకంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎరువులను అందించేందుకు ఒక సరికొత్త యాప్ ను తీసుకువస్తుందని మంత్రి అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోని రెండు జిల్లాలలో ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. మన రాష్ట్రంలో రంగారెడ్డి మరియు మేడ్చల్ జిల్లాలలో ఈ యాప్ ను అమలు చేయనున్నారని మంత్రి తెలిపారు. ÷ూష్ట్రంలో నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. నానో యూరియా తయారీ సంస్థలు కూడా అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. నానో యూరియా వాడుతున్న రైతుల అనుభవాలను వీడియో రూపంలో చిత్రీకరించి 'రైతు నేస్తం' కార్యక్రమంలో ప్రసారం చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొని, సాధారణ యూరియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలు, నానో యూరియా ప్రయోజనాలపై రైతులకు వివరించాలని ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాలని మంత్రి కోరారు. రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియాను అధికంగా వినియోగించడం వల్ల భూసారం దెబ్బతిని, భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకొని, ఆ ఫలితాల ఆధారంగా అవసరమైన ఎరువులను మాత్రమే వినియోగిస్తే భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.
ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్, అగ్రికల్చర్ / ఫార్మర్స్ వెల్ఫేర్ డిజిటల్ వింగ్ డైరెక్టర్ సరితా లక్ష్మీ, వ్యవసాయశాఖ డైరెక్టర్ డా. గోపి, ఎరువుల కంపెనీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాజా టోల్‌గేట్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

- చిన్న కాకాని వద్ద ఇంటర్ ఛేంజ్ లేక సమస్యలు
- పలు రోడ్ల నిర్మాణాలపై గడ్కరీకి పెమ్మసాని వినతి
- రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ కొత్త రైల్వే లైన్
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన ఎంపి లావు

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. గుంటూరు - విజయవాడ జాతీయ రహదారి సమన్వయం చేస్తూ కాజా టోల్‌గేట్ సమీపాన నిర్మించిన వెస్ట్ బైపాస్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కేంద్రమంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.
విజయవాడ వెస్ట్ బైపాస్ ఎన్‌హెచ్ - 16తో కలిసే చిన్నకాకాని జంక్షన్ వద్ద ప్రస్తుతం గ్రేడ్ సెపరేటెడ్ ఇంటర్‌చేంజ్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని పెమ్మసాని వివరించారు. విజయవాడ వైపు వెళ్లే వాహనాలు హైల్యాండ్ ఫ్లై ఓవర్ కింద ఉన్న రెండు లైన్ల సర్వీస్ రోడ్, యూటర్న్ ద్వారా వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.

# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన

### రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్

**ఉమ్మడి కడప జిల్లా మే 11 రాజంపేట మన మహతి న్యూస్**




రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మీ జీవితంలో శక్తి ధైర్యం విజయాలు నిండాలని ఆరోగ్యం ఆనందం ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తున్నాను ఆంజనేయుడి ఆశీర్వాదం మీపై ఉండాలిబలం ధైర్యం కార్యసిద్ధిని ప్రసాదించాలిహనుమాన్ జయంతి శు భాకాంక్షలు మనోజవం మారుతతుల్య వేగం జితేంద్రియం బుద్ధిమతాంవరిష్టం వాతాత్మజం వానరయూథ ముఖ్యంశ్రీరామ దూతం శిరసా నమామి

మనసు వేగంతో సమాన వేగం కలవాడు, వాయువుతో సమానమైన బలం కలవాడు ఇంద్రియాలను జయించినవాడు, బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు వాయుపుత్రుడు వానర సైన్యాధిపతి శ్రీరాముడి దూత అయిన హనుమంతుడిని శరణు వేడుకుంటున్నా

అతులిత బలధామం స్వర్ణశైలభ దేహందనుజవనక్రుశానుం జ్ఞనినాం అగ్రగణ్యంసకలగుణ నిధానం వానరాణాం అధీశంరఘుపతిప్రియభక్తం వాతజాతం నమామి

అపారమైన బలానికి నిలయం బంగారు పర్వతం లాంటి శరీరం కలవాడు రాక్షసులు అనే అడవికి అగ్నివంటివాడు జ్ఞానుల్లో అగ్రగణ్యుడు సర్వగుణాలకు నిధి వానరులకు రాజు రాముడి ప్రియభక్తుడు వాయుపుత్రుడైన హనుమంతుడికి నమస్కారం ఆంజనేయాయ విద్మహే వాయు పుత్రాయ ధీమహితన్నో హనుమత్ ప్రచోదయాత్

వాయుపుత్రుడైన హనుమంతుడు బుద్ధిని ప్రకాశింపజేయుగాక అసాధ్యసాధక స్వామిన్ అసాధ్యం తవకింవద రామదూత కృపాసింధో మమ కార్యం సాధయ ప్రభో అసాధ్యాలను సాధ్యం చేసేవాడు రామదూత కరుణాసముద్ర నా కార్యాన్ని సాధించు ప్రభో

బుద్ధిర్బలం యశో ధైర్యం నిర్భయత్వమరోగతాఅజాడ్యం వక్పటుత్వంచ హనుమత్ స్మరణాత్ భవేత్ ఆంజనేయుడి స్మరణతో బుద్ధి బల కీర్తి ధైర్యం నిర్భయత్వం ఆరోగ్యం అలసట లేని శక్తి, వాక్చాతుర్యం సిద్ధిస్తాయి

యత్ర యత్ర రఘునాథ కీర్తనం తత్ర తత్ర కృత మస్తకాంజలింభాస్పవారి పరిపూర్ణ లోచనం మారుతిం నమత రాక్షసాంతకం

ఎక్కడైనా రాముడి కీర్తన జరిగితే అక్కడ చేతులు జోడించి కళ్లనిండా ఆనందభాష్పాలతో ఉండే రాక్షస సంహారకుడు అయిన హనుమంతుడికి నమస్కారం అంజనానందం వీరం జానకీ శోక నాశనంకపీషమక్ష హంతారం వందే లంకాభయంకరం

అంజనాదేవి ఆనందానికి కారణమైన వీరడు, జానకీమాత శోకాన్ని పోగొట్టేవాడు, వానర రాజు అక్షకుమారుని సంహరించినవాడు లంకకు భయం కలిగించినవాడు అయిన హనుమంతుడికి వందనం

గోష్పదీకృత వారాశిం మశకీకృత రాక్షసంరామాయణం మహామాలారత్నం వందే అనిలాత్మజం

సముద్రాన్ని గోమాత పాదపుట్టుంత చిన్నదిగా చేసినవాడు రాక్షసులను దోమలంత మార్చేసినవాడు రామాయణ మాలలో వజ్రరత్నం వంటి అనిలాత్మజుడైన హనుమంతుడికి నమస్కారం

ఉల్లంఘ్య సింధో సలిలం సలీలంయః శోకవహ్నిం జనకాత్మజాయాఆదాయ తేనైవ దదాహ లంకాంనమామి త్వం ప్రాంజలీరాంజనేయం రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్ హనుమాన్ జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు

# బోధనా పద్ధతులపై గీతంలో శిక్షణభౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు వృత్తి వికాస కార్యక్రమం శిక్షణలో ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు.

**సంగారెడ్డి, మే 11,మన మహతి న్యూస్:**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) విశాఖ చాప్టర్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు.

భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం.ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది.

ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి.

ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్ సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు.


ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం.

ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

# ఓటరు జాబితా మ్యాపింగ్‌ను 90% పూర్తి చేయాలి

### నెమ్మదిగా పనిచేస్తున్న బి ఎల్ ఓ లకు ప్రత్యేక సహాయం అందించాలి -- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 11**







ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 2002 సంవత్సరం నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా 90 శాతం పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎఆర్ఓలు, ఈఆర్ఓలకు సూచించారు.

సోమవారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ, ఎక్కడైతే బిఎల్ఓలు 100 శాతం పని పూర్తి చేశారో వారి సేవలను పని నెమ్మదిగా సాగుతున్న ప్రాంతాల్లో వినియోగించాలని తెలిపారు. ఇప్పటికీ కొన్ని పట్టణ ప్రాంతాల్లో 0 శాతం ప్రగతి ఉన్న బిఎల్ఓలు ఉన్నారని, 10 శాతం లేదా 25 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

అర్బన్ ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో లేదా వారాంతాల్లో ఇంటింటి పరిశీలన చేపడితే మెరుగైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. చనిపోయిన వారు మరియు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను సేకరించి, నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి జాబితా నుండి తొలగించాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో క్షేత్రస్థాయి పరిశీలన చేసి మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైన చోట అదనపు సిబ్బంది, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, గత సమావేశంతో పోలిస్తే జిల్లాలో 5.2 శాతం పురోగతి నమోదైందన్నారు. 10 నుండి 15 శాతం కంటే తక్కువ ప్రగతి ఉన్న బిఎల్ఓలను వ్యక్తిగతంగా సమావేశాలకు పిలిచి మార్గనిర్దేశం చేస్తున్నామని తెలిపారు. గడువులోగా మ్యాపింగ్ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తామని చెప్పారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాజకీయ పార్టీల బి.ఎల్.ఏలను కూడా బిఎల్ఓలతో అనుసంధానం చేశామని తెలిపారు. అదనంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి ఐదు నియోజకవర్గాల్లో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు.

# హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణానికి కృషి చేసిన చైర్మన్‌కు ఘన సన్మానం

### వైభవంగా ముగిసిన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణ మహోత్సవాలు

### ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించిన పునర్నిర్మాణ మహోత్సవాలు -- కమిటీ సభ్యుల సేవలను కొనియాడిన తుడుం శ్రీనివాస్

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ మే 11**



కీసర మండలంలోని హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన దేవాలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డిని సామాజిక సేవా కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు, సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం భక్తి, ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ఈ సందర్భంగా తుడుం శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణ మహోత్సవాలను నిర్వహించడం వెనుక చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి పట్టుదలతో పాటు కమిటీ సభ్యుల అహర్నిశల శ్రమ కారణమని పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణం కేవలం నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా భక్తుల విశ్వాసాలను, ఆధ్యాత్మిక సంప్రదాయాలను మరింత బలపరిచే మహత్తర యజ్ఞంగా నిలిచిందన్నారు.

పునర్నిర్మాణ కార్యక్రమం ప్రారంభం నుంచి మహోత్సవాల ముగింపు వరకు ప్రతి అంశాన్ని శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేశారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం, వేదపండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం, వేలాదిమంది భక్తులు పాల్గొనేలా సదుపాయాలు కల్పించడం ఆలయ నిర్వహణ కమిటీ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.

హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# మక్కలను ధాన్యాలను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి

### సిపిఎం కార్డు జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి






**హనుమకొండ జిల్లా మే 11 న్యూస్**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముందు రైతుల సమస్యలపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి హన్మకొండ సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి జిల్లా నాయకులు ఏం చుక్కయ్య ప్రసంగించారు హనుమకొండ జిల్లాలో రైతుల మొక్కలు ధాన్యం మార్కెట్ యార్డులలో రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతుందని జిల్లా అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన రైతుల పంటలను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మార్కెట్లో రైతులు అమ్మకాలు చేపట్టినాక ట్రాన్స్పోర్ట్ సమస్య హమాలీల సమస్య పేరుతో రోజుల తరబడి ధాన్యాన్ని మక్కాల్ని మార్కెట్లోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గన్ని సంచుల కొరత కూడా తీవ్రంగా ఉందని ముందుచూపు లేని రాష్ట్ర ప్రభుత్వం రైతుల్ని కొనుగోలు చేసుకోమని డబ్బులు ఇస్తామని చేతులెత్తేసినటువంటి పద్ధతి కాదని రాష్ట్ర ప్రభుత్వము సమర్థవంతంగా వ్యవహరించలేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, రైతులకు తీవ్ర అసౌకర్యాలు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు మార్కెట్లను జిల్లాలో గల ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అధికారులు నిరంతరం సందర్శించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే రైతుల సమస్యలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైనటువంటి ఆందోళన పోరాటాలు చేపట్టాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుందని వారి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఈ విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు కోరారు ఇప్పటికే రైతాంగ విషయాలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ల సందర్శన రైతుల సమస్యలను జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి సిపిఎం ప్రతినిధి బృందం తీసుకెళ్లిందని ఆ సమస్యలు నేటికీ పరిష్కృతంగా ఉన్నాయని ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం అనే వారి సందర్భంగా ప్రభుత్వ చర్యల్ని విమర్శించారు ఏదేమైనా రైతుల పంటను తక్షణమే కొనుగోలు చేయాల్సినటువంటి అవసరం ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంకా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి సారంపల్లి. వాసుదేవరెడ్డి తేలూరి ఉప్పలయ్య వాంకుడోత్ వీరన్న నాయక్ మంద సంపత్ కాడబోయిన లింగయ్య దొగ్గల తిరుపతి గుమ్మడి రాజుల రాములు సిపిఎం మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య గాది రమేష్ వేలు రజిత, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎం రమ కారు ఉపేందర్ దూడపాక రాజేందర్ జీడిమట్ల అరుణ కుక్కమడి రవీందర్ రమేష్, రాధిక ఆలకుంట్ల మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

# కృష్ణవేణి రాందాస్ మ్యారేజ్ రిసెప్షన్ గొల్ల బుద్ధారం పెద్ద తండాలో నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన లావుడియా పల్లవి రాజు నాయక్, సర్పంచ్ జయపాల్ నాయక్, దాసు నాయక్.





**భూపాలపల్లి జిల్లా మే 11 న్యూస్**

భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం పెద్ద తండాలో లావుడియా ఫుల్ బంద్ సీతారాం నాయక్ కుమారుడు లావుడియా కృష్ణవేణి రాందాస్ మ్యారేజ్ రిసెప్షన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పల్లవి రాజు నాయక్ సర్పంచ్ అజ్మీర జైపాల్ నాయక్,లావుడియా తారాబాయి, జ్యోతి బాలు నాయక్, శారద రాము నాయక్, చాంది దాసు నాయక్, సరోజన, విజయ రఘురాం, లలిత, ఫుల్ బంద్, లలిత కరణ్, అరుణ రాజన్న, అజ్మేరా ఆనందా రవి నాయక్, అజ్మీర వసంత చీమన్ నాయక్, మమత గణపతి, అజంత రాజు, హట్కర్ రజిత రాజన్న, లావుడియా వనిత గోవర్ధన్, విజయ హేమ నాయక్, పల్లవి రాజు నాయక్, సరిత గణపతి, సునీత సునీల్, కల్పన గోపాల్, సంధ్య సందీప్, కుమారి రాజు నాయక్, కవిత జయపాల్, సుజాత ఉదయ్ సింగ్, సరిత జెల్ సింగ్, మమత సంతోష్, రాజు నాయక్, సంపూర్ణ, చంద్రం, సురేందర్, హనుమంతు, రాహుల్, అనంతరం, రాజు నాయక్ గోపి నాయక్, ప్రతాప్ నాయక్, మల్లయ్య కళ్యాణ్, కార్తీక్, పరం సింగ్, రతన్ సింగ్, సునీత, ఆశిలాల్, రాజు నాయక్, రంజిత్ నాయక్, నవీన్ నాయక్, రాము, మొదలైన వారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# అంతర్ జిల్లా ఘరానా మోసగాడి ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన తిరువూరు పోలీస్

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ
తిరువూరు న్యూస్,మే.12
డ్వాక్రా మహిళలను,వృద్ధాప్య పింఛన్లు తీసుకునే మహిళలను లక్ష్యంగా చేసుకుని మోసం చేసి డబ్బులు కాజేసే మోసగాడిని అరెస్ట్ చేసిన తిరువూరు పోలీసులు

**ముద్దాయి వివరాలు:**
నాగూర్ మీరా వలి అలియాస్ అభి,తండ్రి పేరు లేటు బాబ్జి,వయసు 35,సంవత్సరాలు,సొంత ఊరు -పసివేదల కొవ్వూరు రూరల్ మండలం,ప్రస్తుత నివాసం ఇందిరా కాలనీ కొవ్వూరు పట్టణం
ముద్దాయి అంతర్ జిల్లా నేరస్తుడు ఇతనిపై గతంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో 37 .క్రిమినల్ కేసులు నమోదయి ఉన్నాయి
విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు,డీసీపీ లక్ష్మీనారాయణ మైలవరం ఏసీపీ ప్రసాదరావు పర్యవేక్షణలో,తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రెండు పోలీసు



బృందాలను ఏర్పాటు చేసి తిరువూరు పోలీస్ స్టేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.
తేదీ 05-05-2026,న తిరువూరు పట్టణంలోని ఎస్బీఐ (ఏడిబి) బ్యాంక్ రాజుపేట శాఖకు డ్వాక్రా మహిళలు రుణ వాయిదాలు మరియు పొదుపు నగదు జమ చేయడానికి వచ్చిన సమయంలో, షేక్ నాగూర్ మీరా వలి అలియాస్ అభి అనే వ్యక్తి తనను బ్యాంకు ఉద్యోగిగా పరిచయం చేసుకొని మహిళలను నమ్మబలికాడు.
వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని నగదు తీసుకుని ఖాతాల్లో జమ చేస్తానని చెప్పి, నకిలీ డిపాజిట్ స్లిప్పులు,నకిలీ సీల్స్ మరియు సంతకాలు ఉపయోగించి మొత్తం రూ.93,000/- నగదును మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది.
ఫిర్యాదు అందుకున్న వెంటనే తిరువూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
దర్యాప్తులో భాగంగా తిరువూరు టౌన్ ఎస్.ఐ వైవి శాతకర్ణి మరియు ఎస్.ఐ కె.రాజు ప్రత్యేక బృందాలతో కలిసి పలు ప్రాంతాలలోని సీసీ కెమెరాలు, బ్యాంకులు మరియు ఇతర కేంద్రాలలో ఫుటేజీలను పరిశీలించారు.
సీసీటీవీ ఫుటేజీలు,సాక్షుల వాంగ్మూలాలు మరియు బ్యాంకు రికార్డులను విశ్లేషించి నిందితుడి ఆచూకీని గుర్తించిన పోలీసులు, ఈ రోజు తిరువూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిందితుడిని అరెస్ట్ చేశారు.
అతని వద్ద నుండి రూ.1,52,000/- నగదు స్వాధీనం చేసుకున్నారు.
విచారణలో నిందితుడు గతంలో కూడా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో 38.కేసులు,మోసం మరియు ఆస్తి సంబంధిత కేసుల్లో పాల్గొన్న హ్యాబిచువల్ ఆఫెండర్ అని గుర్తించారు.
నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా,ఈ నెల 25.వ తేదీ వరకు రిమాండ్ విధించిన న్యాయస్థానం.

# గోరక్ష చట్టాలు అమలు చేయాలని మక్తల్ ఎస్సై కి వినతి పత్రం అందజేత.

మన.మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.
బక్రీద్ సందర్భంగా పకడ్బందీగా గోరక్ష చట్టాలు కఠినంగా అమలు చేయాలని సి,ఐ రాంలాల్,ఎస్సై వైబి భాగ్యలక్ష్మి రెడ్డి వినతిపత్రం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్సకల దేవతా స్వరూపం గోమాత. వేదకాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా పూజిస్తున్నాము. దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టితో మొదలుకుని పర్యావరణ పరిరక్షణ... వ్యవసాయంతో పాటు మానవాళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారం. అలాంటి గోవులను ప్రస్తుతం విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకుంటున్నారు. వేలాది టన్నుల గోమాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977 సంవత్సరంలో ది తెలంగాణ ప్రోహిబిషన్ అఫ్ కౌ స్లాటర్ అండ్ అనిమల్ ప్రెజర్వేషన్ యాక్ట్ 1977 ను అమలులోకి తెచ్చింది. ప్రస్తుతం ఈ చట్టం తెలంగాణలో అమలులో ఉంది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ఆర్టికల్ 48 నిబంధనలు కూడా గోరక్ష కోసం ఏర్పాటు చేసినవే. అయినప్పటికీ చట్టవిరుద్ధంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా గోవధ జరుగుతోంది. బలిష్టంగా ఉన్న ఎద్దులనుకూడా వధిస్తున్నారు.
ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా ఈ గోవధ మరీ రెట్టింపు స్థాయిలో జరుగుతోంది. చట్టాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గో ప్రేమికులు, గోరక్ష సంస్థలు అనేక సార్లు విజ్ఞప్తి చేసినా పాలకులు పట్టించుకోవడం లేదు. కనుక ఇప్పటికైనా గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాము.
ప్రధాన డిమాండ్లు





1. రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధ శాలలను తక్షణం మూసివేయాలి.
2. ఆక్రమణలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలి.
3. ప్రస్తుతం గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు కేటాయించాలి.
4. ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోశాలలను ఏర్పాటు చేయాలి
5. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాలలో గోవులను పెంచాలి.
6. గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులకు మరియు గోపోషకులకు తగిన ప్రోత్సాహకాలను అందించాలి.
7. బక్రీద్ సందర్భంగా గోరక్షకులు ఆవులు పట్టుకొని పోలీసులకు తెలియజేసే విధంగా గోరక్షకులకు గుర్తింపుపత్రాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.
8. భాగ్యనగర్ బోరబండలోని బబ్బిగూడ, నార్సింగి మొదలైన స్థలాల్లో నిర్వహిస్తున్న పశువుల సంతలను తక్షణమే ఎత్తివేయాలి.
9. వెంటనే భాగ్యనగర్ తో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల శివారులలో ప్రత్యేకంగా పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమంగా తరలింపబడుతున్న గో సంతతిని రక్షించటమే గాకుండా రవాణా కొరకు ఉపయోగిస్తున్న ట్రక్కులను సీజ్ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
10. రక్షింపబడిన గో సంతతి పోషణ కొరకు ప్రభుత్వమే పశుశాలలను (క్యాట్లే పాండ్స్ ) ఏర్పాటు చేయాలి.
11. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ ఫ్రొ చీశీ. 15948 జి.ఓ 2021 వెంటనే అమలు చేయాలి.
12. చట్టం కళ్లు గప్పి సాగిస్తున్న గోసంతతి అక్రమ రవాణను అరికట్టాలి, ఆటోలు, లారీలతోపాటు క్లోజుడు కంటైనర్లలో తరలిస్తున్న మాఫియా పై చర్యలు చేపట్టాలి.
13. ఆరోగ్యకరమైన పశువులను వధించకూడదని చట్టం చెబుతున్నా ఆవులతో పాటు ఆరోగ్యకరంగా వున్న ఎద్దులు, లేగ దూడలను వధించడం అటువంటి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
14. ప్రభుత్వ అనుమతులు లేని వందలాది కభేళాలను మూసివేయాలి.
15. జన సమూహాల మధ్య పశుకళేబరాల నుండి నూనె, టీ పొడి లాంటివి తయారు చేసే కర్మాగారాలను మూసేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.
16. గ్రామాలలో దేవాలయాలకు వదిలేసిన గో సంతతిని వేలం పాట ద్వారా అన్యమతస్తులకు అమ్మడం హిందువుల మనోభావాలకు భంగం కాబట్టి ఆ వేలం పాటను నిలిపివేయాలి.
పై డిమాండ్ల పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి విభాగం, విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేస్తోంది.
ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వహిందూ పరిషత్ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి మల్లికార్జునరావు,జుట్ల హనుమంతు,జిల్లా బజరంగ్ దళ్ కో-కన్వీనర్ భీమేష్, ప్రకండ సంయోజక్ రాహుల్, గోరక్ష సంయోజక్ అనిల్,శివ, లింగం,రమేష్, నరేష్, శంకర్, రామాంజనేయులు, నవీన్, బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన అంగన్వాడీ ఉద్యోగులు**

**రూ.18 వేల వేతనం, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరిన సీఐటీయూ నాయకులు**









మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మే 11
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తమ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కే. ఉన్నికృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఏప్రిల్ నెల వేతనాలు వెంటనే విడుదల చేసి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని కోరారు.అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. శోభారాణి, అధ్యక్షురాలు జి. సునీత మాట్లాడుతూ వేతనాల ఆలస్యంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈఎంఐలు, కుటుంబ ఖర్చులు నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు గత 50 ఏళ్లుగా పేదలు, మహిళలు, చిన్నారులకు సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటికీ ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రూ.18 వేల వేతనం, పీఎఫ్ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, సమ్మె వేతనాలు, ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోక్సో కేసులో బండి సాయి భగీరథ్ అరెస్ట్ చేయాలి సంగారెడ్డిలో బీఆర్ఎస్ యువత, విద్యార్థి విభాగం భారీ రాస్తారోకో.

సంగారెడ్డి,మే 11,మన మహతి న్యూస్ :



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి యువత, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన నాయకులు, లైంగిక వేధింపులకు పాల్పడిన బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుని బాధ్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదైన తర్వాత కూడా 48 గంటలు గడిచినా అరెస్ట్ చేయకపోవడం దారుణమని నాయకులు విమర్శించారు. బాధితురాలి కుటుంబాన్ని బెదిరించడం, సాక్షులను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపిస్తూ, ఈ అంశాలను కూడా కేసులో భాగంగా చేర్చాలని కోరారు. బాధితురాలికి మరియు ఆమె కుటుంబానికి తక్షణ రక్షణ కల్పించి, ఆమెతో వెంటనే మెజిస్ట్రేట్ ముందు 164 స్టేట్‌మెంట్ నమోదు చేయించాలని డిమాండ్ చేశారు.
అలాగే, బాధితురాలు ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చినప్పుడు గంటల తరబడి వేచి చూసేలా చేసి కేవలం అక్నాలెడ్జ్‌మెంట్ ఇచ్చి పంపించిన పేట్ బషీరాబాద్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు పెద్దగొల్ల శ్రీహరి, జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి మన్సూర్ నాయక్, పట్టణ, మండల యువత అధ్యక్షులు వాజిత్, నాని, నరేష్ గౌడ్, నాయకులు శ్రవణ్ రెడ్డి, సదాశివపేట మైనారిటీ అధ్యక్షులు కమిల్, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పాండు నాయక్, రోషన్, అఖిల్, రమేశ్, దిలీప్, గౌతమ్, చింటూ, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు: అదనపు కలెక్టర్లు

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి: ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి**

**ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల ఆదేశాలు -- ఆన్‌లైన్‌లో చర్యల వివరాలు నమోదు చేయాలని సూచన**

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 11



మేడ్చల్ మల్కాజిగిరి: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపించి, ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు జిల్లా కలెక్టర్లు, డీఆర్వో చంద్రావతితో కలిసి మొత్తం 134 దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజలు ఎంతో వ్యయప్రయాసలకు గురై తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
అదేవిధంగా తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలి’

మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.



మక్తల్ మండలంలోని కాట్రేవుపల్లి, రుద్రసముద్రం, గొల్లపల్లి గ్రామాల సమీపంలో అక్రమ ఇటుక బట్టిలు వెలిసినట్లు స్థానిక రైతులు, ప్రజాసంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. బట్టీల నుంచి వచ్చే వేడి కారణంగా పంటలు కొన్ని కిలోమీటర్ల వరకు నాశనం అవుతున్నాయని తెలిపారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్, నీటిపారుదల ఈఈకి వినతిపత్రం అందజేసి అక్రమ బట్టీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# హైమాక్స్ లైట్లు ప్రారంభం చేసిన.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి

మన మహతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూర్



మున్సిపల్ ఎలక్షన్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి బీసీ కాలనీ ఆరో వార్డులో తన సొంత ఖర్చులతో ఈరోజు ఐమాక్స్ లైటు.ప్రారంభించడం జరిగింది
ఇంకా ముందు ఆత్మకూరులో అన్ని వార్డులో తన వంతు సాయం చేస్తూ అని అలాగే కేంద్ర ప్రభుత్వం సహకారంతో డీకే అరుణమ్మ సహకారంతో కూడా ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశాడు
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ కౌన్సిలర్ పుల్లరి భరత్ జిందే జ్యోతి చెట్ల లలిత జిల్లా నాయకులు కె ఆనంద్ ఆంజనేయులు ముదిరాజ్ పట్టణ అధ్యక్షుడు సురేష్ పుల్లరి రమేష్ అశోక్ భూపాల్ సమ్మద్ రాఘవేంద్ర రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు బీసీ కాలనీ బిజెపి.కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి క్రీడాకారుల సత్తా

**11 పతకాలు కైవసం**




**కొత్తగూడెం మే 12మన మహతి న్యూస్**
హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర త్రో అండ్ జంప్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు ప్రతిభ చాటారు. నిన్నటితో ముగిసిన ఈ పోటీల్లో జిల్లా నుంచి పాల్గొన్న 12 మంది క్రీడాకారులు మొత్తం 11 పతకాలను సాధించి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు.ఈ విషయాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. మహీధర్ వెల్లడించారు. జిల్లాకు మొత్తం 3 బంగారు, 4 రజత, 4 కాంస్య పతకాలు లభించినట్లు తెలిపారు.బంగారు పతక విజేతలురామవరంకు చెందిన ఎస్.కే. రియాజ్ పాషా డిస్కస్ త్రోలో, కొత్తగూడెంకు చెందిన బి. పల్లవి హేమర్ త్రోలో, భద్రాచలంకు చెందిన సిహెచ్. నికిత డిస్కస్ త్రోలో బంగారు పతకాలు సాధించారు.రజత పతక విజేతలుపాల్వంచకు చెందిన ఎం. సుభాష్ జావెలిన్ త్రోలో, రామవరంకు చెందిన ఎస్.కే. రియాజ్ పాషా షాట్‌పుట్‌లో, కొత్తగూడెంకు చెందిన సిహెచ్. వేదశ్రీ షాట్‌పుట్‌లో, భద్రాచలంకు చెందిన సిహెచ్. నికిత జావెలిన్ త్రోలో రజత పతకాలు గెలుచుకున్నారు.కాంస్య పతక విజేతలుఅశ్వరావుపేటకు చెందిన తాటి సందీప్ లాంగ్ జంప్‌లో, పాల్వంచకు చెందిన ఎం. సుభాష్ షాట్‌పుట్‌లో, కొత్తగూడెంకు చెందిన ఐ. జయసాయి 400 మీటర్ల పరుగు పందెంలో, మధుప్రియ షాట్‌పుట్‌లో కాంస్య పతకాలు సాధించారు.ఈ సందర్భంగా పతక విజేతలను, అథ్లెటిక్ కోచ్‌లు డి. మల్లికార్జున్, పి. నాగేందర్‌లను జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. సారంగపాణి, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టపు రాధాకృష్ణ అభినందించారు.

# లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి యాసారపు నరసింహారావును ఏకగ్రీవంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి



**లక్ష్మీదేవిపల్లి, మే 11:మన మహతి న్యూస్**
లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి యాసారపు నరసింహారావును ఏకగ్రీవంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలంలోని 31 గ్రామపంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తూము చౌదరి మాట్లాడుతూ పార్టీ బలోపేతం, కార్యకర్తలకు అండగా నిలవడంలో నరసింహారావు మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డిని కలిసి నరసింహారావు పేరును ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కాంగ్రెస్ కమిటీలు యాసారపు నరసింహారావు అభ్యర్థిత్వానికి మద్దతుగా తీర్మానాలు చేసి పంపించాలని కోరారు. ప్రజలు, కార్యకర్తల అభీష్టాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురామిరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అందరినీ కలుపుకొని వెళ్లే నాయకత్వం మండలానికి అవసరమని, అందుకే నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించాలని తూము చౌదరి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు పాల్గొని నరసింహారావు అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు ప్రకటించారు.


# మియాపూర్‌లో విషాదం.. నీటి సంపులో పడి బాలిక మృతి

హైదరాబాద్: మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్‌లో విషాదం చోటుచేసుకుంది. అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి కుమార్తె ప్రమాదవశాత్తూ నీటి సంపులో పడి ప్రాణాలు కోల్పోయింది. మియాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాది కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మద్దిరాల తండాకు చెందిన చరణ్, రేణుక దంపతులు పదేళ్లుగా మియాపూర్ గోకుల్ ఫ్లాట్స్ పరిసరాల్లో వాచ్‌మెన్‌లుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. చరణ్ 8 రోజుల క్రితమే అక్కడి శ్రీరెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా చేరారు. రాత్రి 7.30 గంటల సమయంలో చరణ్ కుమార్తె సారా (13) అపార్ట్‌మెంట్ ఆవరణలో మూత తీసి ఉన్న నీటి సంపులో ప్రమాదవశాత్తూ పడిపోయింది.కుమార్తె కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు సమీపంలో గాలించారు. చివరకు అనుమానం వచ్చి నీటి సంపులో చూడగా.. బాలిక అచేతనంగా కనిపించింది. వెంటనే నిజాంపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆసుపత్రి యాజమాన్యం సమాచారం మేరకు మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు

# యువకుడు అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు

**పుట్టినరోజు వేడుకల అనంతరం ఇంటి నుంచి వెళ్లిన యువకుడు.. లాల్ బజార్ వద్ద చివరి లొకేషన్ గుర్తింపు**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 11**




ముత్తుస్వామి కాలనీ బాలాజీ నగర్‌కు చెందిన శ్రీ బిస్వా కర్మ అర్జున్ ఫిర్యాదు మేరకు ఆయన కుమారుడు టికా రామ్ బిస్వా కర్మ (20) అదృశ్యమైన ఘటనపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదు ప్రకారం, టికా రామ్ తన పుట్టినరోజును స్నేహితులతో జరుపుకుని రాత్రి ఆలస్యంగా ఇంటికి రావడంతో తండ్రి మందలించారు. అనంతరం 09-05-2026 సాయంత్రం సుమారు 5:45 గంటల సమయంలో మార్కెట్‌లోని వెజిటబుల్ స్టాల్ వద్ద మొబైల్ ఫోన్ వదిలి వెళ్లిన అతను తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు మరియు పరిచయ ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో మిస్సింగ్ యువకుడి స్నేహితుడు తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి 1 నుంచి 2 గంటల మధ్య టికా రామ్ అతని ఇంటికి వెళ్లి బైక్ తీసుకెళ్లమని అడిగినట్లు, అయితే నిరాకరించడంతో క్యాబ్ లేదా బైక్ బుక్ చేసుకుని వెళ్తానని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.
పోలీసుల సమాచారం మేరకు టికా రామ్ చివరిసారిగా లాల్ బజార్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పాలీసెట్ ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి: జిల్లా కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**




పాలీసెట్ 2026 నిర్వహణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారని జిల్లా కోఆర్డినేటర్ శ్రీ బండి శ్రీనివాస్ గారు తెలియచేసారు జిల్లా వ్యాప్తంగా 3352 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానుండగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 7 భద్రాచలం లో 2 మరియు మణుగూరులో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఈ నెల 13 న ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 1:30 ని.ల వరకు నిర్వహించనున్నారు. విద్యార్థులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మరియు ఉదయం 11 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్య మైన అభ్యర్థిని పరీక్ష వ్రాయడానికి అనుమతించబడదు. ఈ పరీక్షకు హాజరయ్యే అభర్థులు ఎదీ పెన్సిల్, ఈరెసర్, షార్పెనర్ బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ మరియు పరీక్ష హాల్టికెట్ తప్పని సరిగా తమతో తీసుకు రావాలని సూచించారు. ఏవిధమైన ఎలక్ట్రానిక్ వస్తువులు, క్యాలిక్యులేటర్లు బ్లూ టూత్ వంటి పరికరములు ఎలక్ట్రానిక్ వాచీ వంటివి పరీక్ష కేంద్రం లోనికి అనుమతించ బడవని తెలియ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సింగరేణి విమెన్ డిగ్రీ కళాశాల లో 500 ూ = ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో 240 ఛ్ఖౕఉదీచీ గౌడ్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 227, అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ వేపలగడ్డలో 261, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పాలోంచ లో 400 గవర్నమెంట్ హైస్కూల్ లో 240, సింగరేణి హైస్కూల్ లో 201 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. భద్రాచలం పట్టణంలో గవర్మెంట్ డిగ్రీ కళాశాల (అటానమస్) లో 386, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సైన్స్ బ్లాక్ లో 360, మంది విద్యార్థులు హాజరు కానున్నారు అని తెలియచేసారు.

# అంబేద్కర్ నగర్‌లో యువకుడు అదృశ్యం.. కేసు నమోదు

**తల్లి మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిన యువకుడు మిస్సింగ్**

**ఇంట్లో నుంచి వెళ్లిపోయిన రబ్బాని అన్సారీ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 11**




నందమూరి నగర్, అంబేద్కర్ నగర్‌కు చెందిన నిషా (51)కు నలుగురు కుమారులు ఉన్నారు. వారిలో ముగ్గురికి వివాహాలు కాగా, చిన్న కుమారుడు రబ్బాని అన్సారీ (26) అవివాహితుడు. అతడు అంబేద్కర్ నగర్‌లోని ఓ పంచర్ షాపులో పనిచేస్తున్నాడు. ఈ నెల 8వ తేదీన సాయంత్రం ఐదు గంటల సమయంలో రబ్బాని అన్సారీ మద్యం సేవించి ఇంటికి రావడంతో అతని తల్లి నిషా మందలించినట్లు సమాచారం. అనంతరం 9వ తేదీ ఉదయం ఆరు గంటల సమయంలో అన్సారీ ఇంట్లో కనిపించలేదు. అతని సెల్‌ఫోన్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తల్లి నిషా బంధువులు, పరిచయస్తుల ఇళ్లలో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోక్సో. కేసులో నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలి.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

తెలంగాణ రాష్ట్రంలో ఒక 17ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేంద్ర మంత్రి కొడుకుపై పోక్సో కేసు నమోదై 3 రోజులు కావస్తున్నా అరెస్ట్ చేయకపోవడం సిగ్గుచేటు.ఎందుకంటే ఈ దేశంలో అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం ఉంటుందని ఈ పరిస్థితి బట్టి చెప్పొచ్చు ఈ పోలీస్ యంత్రాంగం రాజకీయ నాయకులకు ఒకలా ఉంటుందా?పోక్సో కేసులో నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తు మక్తల్ కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద మక్తల్ బి ఆర్ ఎస్ యువజన విభాగం నిరసన కార్యక్రమం చేపట్టింది పూర్తిగా సిగ్గు వదిలేసిన కాంగ్రెస్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకుపై ఇంత తీవ్రమైన పోక్సో కేసు నమోదైతే.. కనీసం స్పందించని కాంగ్రెస్ నాయకులు ఉన్నారని బి ఆర్ ఎస్ యువజన విభాగం డిమాండ్ చేసిందిబీజేపీ - కాంగ్రెస్ మధ్య ఉన్న ఈ చీకటి ఒప్పందం బట్టబయలు.ఈ కార్యక్రమంలో మక్తల్ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ నాయకులు పాల్గొన్నారు

# మక్తల్ రైల్వే స్టేషన్లో రేక్ పాయింటును ఏర్పాటు చేయాలి..



**ఇప్పటికే కేంద్ర రైల్వే మంత్రి కి లేఖ రాసిన మంత్రి వాకిటి శ్రీహరి..**

**మన మహతి న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ రైల్వే స్టేషన్ లో ఎరువులకు సంబంధించిన రేక్ పాయింటును ఏర్పాటు చేయాలని కోరుతూ మక్తల్ ఫర్టిలైజర్ యజమానులు ఇప్పటికే మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా... తాజాగా మరో మారు జిల్లా కలెక్టర్ తో పాటు, రాష్ట్ర స్థాయి అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి లేఖ రాశారు. అందుకు సంబంధించి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారికి లేఖను ఫర్టిలైజర్ అధ్యక్షులు వల్లంపల్లి నరసింహ ఆధ్వర్యంలో అందించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జడ్చర్ల మహబూబ్నగర్ గద్వాల తిమ్మాపూర్ లో మాత్రమే రేకు పాయింట్లు ఉండగా... అక్కడ నుంచి ఎరువులను మక్తల్ నియోజకవర్గంకు సంబంధించిన ఐదు మండలాలు మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూరుడ నర్వలకు ఎరువులను ప్రస్తుతం సరఫరా చేస్తున్నారు. అయితే మక్తల్ రైల్వే స్టేషన్ లోనే రేక్ పాయింట్ ను ఏర్పాటు చేసి... ఎరువులను గోదాములోనే నిల్వ చేయడం ద్వారా నియోజకవర్గం లోని ఐదు మండలాలకు సరఫరా మరింత సులభంగా మారి, దాదాపు 100 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకు రవాణా చార్జీలు తగ్గి... సుమారు ఒక్క ఎరువు బస్తా మీద దాదాపు 50 రూపాయల వరకు ధర తగ్గే అవకాశం ఉందని ఫర్టిలైజర్ యజమానులు చెబుతున్నారు. ఈ ప్రాంతానికి సంబంధించి దాదాపు 40 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు... సుమారు 8 లక్షల వరకు ఎరువుల బస్తాలు అవసరముండగా... మంత్రి వాకిటి శ్రీహరి గారు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చే సీజన్ కల్లా మక్తల్ స్టేషన్లోనే రేక్ పాయింట్ ఏర్పాటు చేసి... ఎరువులను అతి సులభంగా రైతులకు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్రం సైతం త్వరగా మక్తల్ స్టేషన్లో పాయింట్ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇందులో ఐదు మండలాలకు సంబంధించిన వ్యవసాయ అధికారులు మిథున్ చక్రవర్తి, గణేష్, సుదర్శన్ గౌడ్, అఖిల రెడ్డి, ఫర్టిలైజర్ కోశాధికారి హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం.

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు ఓపికగా విన్న జిల్లా ఎస్పీ.**

**ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనిఎస్.హెచ్.ఓలకు ఆదేశాలు.**

**సంగారెడ్డి,మే 11,మన మహతి న్యూస్ :**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.
జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com